Andhra prabha Dt- 17/05/15

# కొత్త నినాదానికి శ్రీకారం చుట్టిన హెచ్ఎంఆర్

- ఇక స్వచ్ఛ హైదరాబాద్ .. స్వచ్ఛ మెట్రో
- 50 కిలో మీటర్లు .. 11 యూనిట్లుగా విభజన
- నేడు పంజాగుట్ట మెట్రో రైల్ స్టేషన్‌లో పారిశుద్ధ్య పనులు
- పాల్గొననున్న మేనేజింగ్ డైరెక్టర్ ఎన్‌విఎన్.రెడ్డి

హైదరాబాద్, మే 16 (ఐఎన్ఎన్ ప్రతినిధి ): హైదరాబాద్ మెట్రోరైల్ సంస్థ కొత్త నినాదానికి శ్రీకారం చుట్టింది. స్వచ్ఛ హైదరాబాద్...స్వచ్ఛ మెట్రో పేరిట పెద్దఎత్తున పారిశుద్ధ్య పనులను చేట్టాలని నిర్ణయించింది. నగర అందాలను ఇనుమడింపచేయడంలో తన వంతు పాత్ర పోషించేందుకు శరవేగంగా అడుగులు వేస్తోంది.

రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ తెలంగాణ...స్వచ్ఛ హైదరాబాద్ కార్యక్రమానికి అత్యంత ప్రాముఖ్యతను ఇస్తున్న నేపథ్యంలో హెచ్ఎంఆర్ కూడా పెద్దఎత్తున ఇలాంటి కార్యక్రమాలకు చేపట్టాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా మెట్రోరైల్ స్టేషన్లు, పూర్తి అయిన పిల్లర్ల ప్రాంగణంలో నెలకొన్న మట్టికుప్పులను పూర్తి స్థాయిలో తొలగించాలని తలపెట్టింది. ఇందులో భాగంగా మెట్రో రహదారిలో సుమారు 50 కిలోమీటర్ల రహదారిని 11 యూనిట్లుగా విభజించారు. ఒక్కొక్క యూనిట్ నాలుగు నుంచి ఐదు కిలోమీటర్ల మేరకు స్వచ్ఛ మెట్రో కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ముఖ్యంగా మెట్రో పిల్లర్లపై పెద్దఎత్తున పోస్టుర్లను వివిధ రాజకీయ పార్టీల నేతలతో పాటు వివిధ సంఘాలు అంటించాయి. దీంతో మెట్రో పిల్లర్లు పూర్తిగా పోస్టర్లతో అధ్వానంగా మారాయి. ఈ నేపథ్యంలో మెట్రో పిల్లర్లకు వేసిన పోస్టర్లను స్వచ్ఛ హైదరాబాద్...స్వచ్ఛ మెట్రో కార్యక్రమంలో వాటిని పూర్తిగా తొలగించనున్నారు. అలాగే మెట్రో పనులు సాగుతున్న ప్రాంతాల్లోనూ ఎలాంటి మట్టికప్పులు లేతుండా తగు చర్యలు తీసుకున్నారు. ఇందుకు అవసరమైన వాహనాలను కూడా సిద్ధం చేసినట్లు మెట్రోరైల్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్‌వీఎన్. రెడ్డి తెలిపారు. ఈ పనులకు ఆదివారం పంజగుట్ట మెట్రోరైల్ స్టేషన్లలో ప్రారంభించనున్నామని ఆయన వివరించారు. అనంతరం వెస్ట్‌మారేడుపల్లిలోని నెహ్రూ నగర్ పార్కులో స్వచ్ఛ హైజరాబాద్ కార్యక్రమాన్ని మెట్రో, ఎల్ అండ్ టి సిబ్బందితో కలిసి చేపట్టనున్నామని వివరించారు.

Eenadu

Dt 17/05/15

## నేటి స్వచ్ఛ మెట్రో

స్వచ్ఛ హైదరాబాద్ స్వచ్ఛ మెట్రో పేరుతో హెచ్ఎంఆర్ ఆదివారం నుంచి కార్యాచరణలోకి దిగుతోంది. మెట్రో కార్యాలయంలో హెచ్ఎంఆర్, ఎల్ అండ్ టీ మెట్రో ఉద్యోగులతో సమావేశమైన మెట్రో రైలు ఎండీ ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి.. ఈ కార్యక్రమంలో అందరూ చురుగ్గా పాల్గొనాలని కోరారు. ఏం చేయాలో.. ఎలా చేయాలో సిబ్బందికి వివరించారు.

- మెట్రోరైలు కారిడార్లలో ఎక్కడ చెత్త కన్పించకుండా శుభ్రం చేయనున్నారు. దీనికి అవసరమైన టిప్పర్స్, డంపర్స్‌ను సిద్ధం చేశారు.
- రహదారులపై గుంతలను పూడ్చనున్నారు. స్తంభాలపై అతికించిన గోడ పత్రికలను తొలగిస్తారు.
- మెట్రో కారిడార్‌లోని 50 కి.మీ. పరిధిలో దీన్ని చేపట్టనున్నారు. ఈ దూరాన్ని 11 యూనిట్లుగా విభజించారు. 4 నుంచి 5కి.మీ. దూరాన్ని ఒక యూనిట్‌గా విభజించారు.

## నేడు ఎక్కడెక్కడ...

- పంజాగుట్ట మెట్రో స్టేషన్‌లో ఉదయం 9.30 గంటలకు ప్రారంభించనున్నారు.
- మెట్రో ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి వెస్ట్‌మారేడ్‌పల్లి యూనిట్‌కు మెంటర్‌గా వ్యవహరిస్తున్నారు. జీహెచ్ఎంసీ 400యూనిట్లలో ఇది ఒకటి. ఇక్కడ నెహ్రూనగర్‌లో ఉదయం 10.30 గంటలకు ప్రారంభం అవుతుంది.

Namasthe Telangana 01-17/05/15

# స్వచ్ఛహైదరాబాద్ - 'స్వచ్ఛ మెట్రో'

## నేడు పంజాగుట్ట వద్ద ప్రారంభించనున్న హెచ్ఎంఆర్ ఎండీ

నమస్తే తెలంగాణ, సిటీబ్యూరో :

స్వచ్ఛ హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా మెట్రోరైల్, ఎల్అండ్‌టీ అధికారులు, ఇంజినీర్లు, సిబ్బంది స్వచ్ఛ మెట్రో కార్యక్రమాన్ని చేపట్టాలని హెచ్ఎంఆర్ ఎండీ ఎన్వీఎస్.రెడ్డి పిలుపునిచ్చారు. మెట్రోరైల్ భవన్‌లో మెట్రో రైల్, ఎల్అండ్‌టీ అధికారులతో శనివారం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. స్వచ్ఛ హైదరాబాద్ కార్యక్రమ ఉద్దేశాలను వారికి వివరించారు. ఈ సందర్భంగా మెట్రోరైల్ ప్రాజెక్టులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులు, సిబ్బందికి ఆదేశాలిచ్చారు. 50 కిలో మీటర్ల మేర సాగుతున్న మెట్రోరైల్ నిర్మాణ ప్రాంతాలను 11 యూనిట్లుగా విభజించారు. 4- 5 కిలోమీటర్ల ప్రాంతాన్ని ఒక యూనిట్‌గా ఏర్పాటు చేసి స్వచ్ఛమెట్రో కార్యక్రమాన్ని కొనసాగించనున్నారు. ఆదివారం ఉదయం ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా పంజాగుట్ట మెట్రోస్టేషన్ నుంచి ప్రారంభించనున్నారు.

- మెట్రోరైల్ కారిడార్‌లోని నిర్మాణ వ్యర్థాలు (డెబ్రీస్)ను ఎప్పటికప్పుడు తొలగించడం
- మెట్రో పనులతో రోడ్లపై ఏర్పడ్డ గుంతలను ఎప్పకటిప్పుడు పూడ్చడం.
- మెట్రో పిల్లర్ల బ్యూటీని దెబ్బతీస్తున్న పోస్టర్లు.. ఫ్లెక్సీలను వెనువెంటనే తొలగించడం.
- గుంతలు పూడ్చడానికి వీలుగా అవసరమున్న మేరకు టిప్పర్లు, డంపర్లును ఏర్పాటు చేయడం.

**వెస్ట్ మారేడ్‌పల్లి మెంటార్‌గా ఎన్వీఎస్‌రెడ్డి..**

స్వచ్ఛ హైదరాబాద్ కోసం జీహెచ్ఎంసీని 400 యూనిట్లుగా విభజించిన విషయం విదితమే. హెచ్ఎంఆర్ ఎండీ ఎన్వీఎస్.రెడ్డి వెస్ట్ మారేడ్‌పల్లి యూనిట్‌కు మెంటార్‌గా వ్యవహరించనున్నారు. ఆయన నేతృత్వంలో అక్కడి స్థానికులు స్వచ్ఛ హైదరాబాద్ కార్యక్రమంలో పాలుపంచుకోనున్నారు. వెస్ట్‌మారేడ్‌పల్లిలో ఆదివారం ఉదయం వెస్ట్‌మారేడ్‌పల్లిలోని నెహ్రూనగర్ పార్కు నుంచి ప్రారంభించనున్నారు.

Namasthe Telangana Dt 18/05/15

# సీఎం 'మెట్రో' కల నెరవేరుస్తాం : ఎండీ ఎన్వీఎస్.రెడ్డి



రోడ్లు ఊడుస్తున్న ఎన్వీఎస్.రెడ్డి

ఖైరతాబాద్, మే 17 : ముఖ్యమంత్రి హైదరాబాద్ 'మెట్రో' కల నెరవేరుస్తామని మెట్రో రైల్ ప్రాజెక్టు ఎండీ ఎన్వీఎస్.రెడ్డి అన్నారు. ఆదివారం పంజాగుట్టలోని మెట్రో నిర్మాణం వద్ద స్వచ్ఛ హైదరాబాద్-స్వచ్ఛ మెట్రో కార్యక్రమంలో భాగంగా ఎన్వీఎస్.రెడ్డి చెత్తాచెదారాన్ని తొలగించారు. ఎన్వీఎస్.రెడ్డి మాట్లాడుతూ ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టు ప్రపంచంలోనే అధునాతనమైన సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మిస్తున్నామని చెప్పారు. 70 కిలో మీటర్ల నిర్మాణం చేపట్టాల్సి ఉండగా, ప్రస్తుతం 50 కిలో మీటర్ల మేరకు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు. ఈ ప్రాజెక్టును 11 యూనిట్లుగా విభజించామని, 4, 5 కిలో మీటర్లకు ఒక యూనిట్‌గా తీసుకొని ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోతున్నామన్నారు. తెలంగాణ కళలు ప్రతిబింబించేలా ప్రతి స్టేషన్‌లో కళాకృతులు ఏర్పాటు చేస్తామని, కరీంనగర్, ఖమ్మం జిల్లాల నుంచి గ్రానైట్ పలకలను తెప్పించి కళాఖండాలను తయారు చేయిస్తామన్నారు. ప్రభుత్వం చేపడుతున్న స్వచ్ఛహైదరాబాద్ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో మెట్రో ప్రాజెక్టు డివిజన్ అధికారి(ఎల్అండ్‌టీ) ఎంఆర్.నాయుడు, క్లస్టర్ ప్రాజెక్టు మేనేజర్ బి.శ్రీనివాసరావు, అధికారులు జి.మాధవ్‌కుమార్, అజయ్ పాల్గొన్నారు.

Nava Telangana    01- 18/05/15

# 'స్వచ్ఛ'లో మేమూ..



## మెట్రోస్టేషన్ వద్ద...

**ఖైరతాబాద్** : పంజాగుట్టలోని నిర్మాణంలో ఉన్న మెట్రోస్టేషన్ వద్ద జరిగిన స్వచ్ఛ హైదరాబాద్ కార్యక్రమంలో మెట్రోరైల్ ఎండి ఎన్‌విఎస్.రెడ్డి పాల్గొని, చెత్తను ఊడ్చి శుభ్రపరిచారు. ఆయన మాట్లాడుతూ మెట్రో పనులు జరుగుతున్న 11 యూనిట్లలో శుభ్రత పాటించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. మెట్రో, హెచ్‌ఎంఆర్ ఎల్‌అండ్‌టి సంయుక్తంగా స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాలు పంచుకుంటున్నాయన్నారు. ఆయన వెంట ఎల్‌అండ్‌టి ప్రాజెక్ట్ డివిజినల్ ఇన్‌చార్జి ఎంఆర్. నాయుడు, ప్రాజెక్ట్ మేనేజర్ డి.శ్రీనివాస్‌రావు, సంస్థ ఉద్యోగులు మహదేవ్‌కుమార్, అజయ్ పాల్గొన్నారు.

Sakshi DT 18/05/15

# 'స్వచ్ఛ' అడుగు..

నగర పరిశుభ్రత, అభివృద్ధే ధ్యేయంగా 'స్వచ్ఛ హైదరాబాద్'వైపు అడుగులు పడుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలుచేస్తున్న ఈ కార్యక్రమం ఆదివారం రెండో రోజూ అట్టహాసంగా సాగింది. అమాత్యులు, అధికారులు, సెలబ్రిటీలు, వీఐపీలు వీధుల్లో చెత్తను తొలగించి ప్రజల్లో స్ఫూర్తిని నింపారు. –సాక్షి, సిటీబ్యూరో



పంజగుట్ట ఫ్లైఓవర్ వద్ద మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి

Vaartha    Dt 18/05/15



# గల్లీగల్లీల్లో స్వచ్ఛ హైదరాబాద్




స్వచ్ఛ హైదరాబాద్ ప్రతిజ్ఞచేయిస్తున్న మెట్రో ఎండి ఎన్వీఎస్ రెడ్డి

## హైదరాబాదును విశ్వనగరంగా మార్చేందుకు కృషి చేస్తున్న కెసిఆర్: ఎన్వీఎస్.రెడ్డి

**అడ్డగుట్ట,మే 17 ప్రభాతవార్త:** హైదరాబాద్ మహానగరాన్ని విశ్వనగరంగా మార్చేందుకు ముఖ్య మంత్రి కేసిఆర్ కృత నిశ్చయంతో పనిచేస్తున్నాని హైదరాబాద్ మెట్రోల్ రైల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్వీఎస్.రెడ్డి పేర్కొన్నారు. స్వచ్ఛ హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఆయన వెస్ట్ మారేడ్‌పల్లి లేపాక్షి కాలనీ, జెడ్జిస్ క్వార్టర్స్ పరిసర ప్రాంతాల్లో పాదయాత్రలు జరిపి ప్రజా సమస యలు అడిగి తెలుసుకున్నారు. అయా ప్రాంతాల్లో పేరుకు పోయిన చెత్తా చెదారాన్ని తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. హైదరాబాద్ మహా నగరాన్ని ఫిల్మిమ్ సీటిగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అందు వల్ల ప్రతి ఒక్కరు స్వచ్ఛ హైదరాబాద్‌లో భాగస్వాములు కావాలన్నారు. హైదరాబాద్‌లో మెట్రో రైల్ నిర్మాణం పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయన్నారు. మెట్రో రైల్ నిర్మాణానికి అత్యాధునీక పరికరాలతో నిర్మాణం పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు నగరంలో మూడు మెట్రో రైల్వే స్టేషన్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఆయా స్టేషన్లు కూడా అధునాతనంగా, సర్వాంగ సుందరంగా నిర్మించడం జరిగిందన్నారు. ఒక్కొక ఓ మెట్రో రైల్వే స్టేషన్‌కు కోటి రూపాయలు వెచ్చించి సౌకర్యాలు మెరుగువర్చడం జరుగుతుందన్నారు. ఈ కార క్రమంలో నోడల్ అఫీసర్ ప్రశాంతి, టిఆర్ఎస్ నాయకుడు సి.బద్రినాథ్ యాదవ, శ్యాంసుందర్‌రెడ్డిలతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

Andhra Jyothi (Secunderabad zone) Dt 18/05/15



మెట్రో స్పీడ్: మెట్రోరైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి